
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 30-7-2025 పేజీలు : 7





# ప్రయివేట్ ఆస్పత్రుల దోపిడి

ధనార్జనే యాజమాన్యాల ధ్యేయం

- వర్షాలతో పెరుగుతున్న వైరల్ వ్యాధులు
- దడ పుట్టిస్తున్న ఓపీ చార్జీలు
- జ్వరంతో వెళితే...పలురకాల రక్తపరీక్షలు
- అవసరం లేకపోయినా అడ్మిట్లతో నిలువు దోపిడీ
- ఆస్పత్రుల్లో,ల్యాబ్‌లలో కానరాని ఫీజుల పట్టిక

కరీంనగర్ క్రైం,జులై 29 ,ప్రజాజ్యోతి: ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యతలో ఉండి కొందరు వైద్యులే పేదల రక్తం పీల్చేస్తున్నారు. అసలే అనారోగ్య కష్టాలతో వచ్చే రోగుల దగ్గర విచ్చలవిడిగా దోపిడీ చేస్తూ జేబులు గుల్ల చేస్తున్నారు. ఆర్ఎంపీలతో వాటాలు మాట్లాడుకుని మరీ పేషంట్లను లూటీ చేస్తున్నాయి కొన్ని ప్రైవేట్ హాస్పిటల్లు.ఇలా టెస్టుల దగ్గర నుంచి ఆపరేషన్ల దాకా డబ్బులు పిండేయటమే లక్ష్యంగా కొన్ని ప్రయివేటు ఆసుపత్రులు వ్యవహరిస్తున్నాయి,వర్షాల వల్ల పెరుగుతున్న వైరల్ వ్యాధులతో ఆసుపత్రికి వెళితే పలురకాల రక్తపరీక్షలు నిర్వహించి అవసరం లేకపోయినా అడ్మిట్లతో నిలువు దోపిడీ చేస్తున్నారు,కరీంనగర్ జిల్లాలో సుమారు 400 పైగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయి.ఈ హాస్పిటల్స్ లో చార్జీల వసూళ్లపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల కంట్రోల్ లేకపోవడంతోనే మేనేజ్మెంట్ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ప్రశ్నించిన పేషెంట్ల బంధువులపై ఆసుపత్రి సిబ్బంది దౌర్జన్యానికి దిగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మిగతా 7లో...



రైల్వే ఓవర్ బ్రిడ్జ్ భూసేకరణ సమస్యను పరిష్కరించి

## వంతెన పనులు కొనసాగించాలి

కరీంనగర్ బ్యూరో, జూలై 29, (ప్రజాజ్యోతి) : కరీంనగర్ కలెక్టరేట్ లో మంగళవారం బీజేపి శ్రేణులతో కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జ భూసేకరణ సమస్యను వెంటనే పరిష్కరించి.వంతెన పనులు కొనసాగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.భూసేకరణలో జాప్యం చేస్తూ ఆర్ఓబి అభివృద్ధి పనులు ముందుకు సాగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని ధ్వజమెత్తారు.

మిగతా 2లో...

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు
- 6 నెలల్లో నారాయణపూర్ కుడి కాలువ నిర్మాణం
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మిగతా 2లో...



కరీంనగర్ బ్యూరో, జూలై 29, (ప్రజాజ్యోతి) : రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ కార్డులు అందజేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.గంగాధర లోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో గంగాధర మండలానికి చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డు మంజూరు ఉత్తర్వులు మంగళవారం అందజేశారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



బీర్ పూర్, జూలై 29, (ప్రజాజ్యోతి): రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.

మిగతా 4లో...

## మహిళ అదృశ్యం..కేసు నమోదు

**కొడిమ్యాల,జూలై 29,(ప్రజాజ్యోతి):** మండలం బొల్లెంచెరువు గ్రామానికి చెందిన చెల్లా మేఘన అనే మహిళ అదృశ్యం కాగా కేసు నమోదు చేసినట్లు కొడిమ్యాల ఎస్సై సందీప్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మేఘన 28న మధ్య రాత్రి ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిందని ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు



కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## గురుకులాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం



**కరీంనగర్ బ్యూరో, జూలై 29, (ప్రజాజ్యోతి):** గంగాధరలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను, మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.బీసీ బాలుర వసతి గృహంలో తరగతి గదులను, స్టోర్ రూమును, మంటగదిని పరిశీలించారు. విద్యార్థులు కూర్చుండేందుకు సరఫరా చేసిన గ్రీన్ మ్యాట్లను ఉపయోగించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం నుండి సరఫరా అయిన ప్రతి వస్తువును విద్యార్థుల కోసం వినియోగించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విశ్రాంతి తీసుకుంటున్న పలువురు విద్యార్థులతో మాట్లాడారు. జ్వరం, విరేచనాలు వంటి అనారోగ్యం వస్తే అప్రమత్తంగా ఉండాలని హాస్టల్స్ సిబ్బందికి సూచించారు. నిర్దిష్ట సమయం ప్రకారం వైద్యాధికారితో ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మెడికల్ రిజిస్టర్ను తనిఖీ చేసి విద్యార్థులకు ఇచ్చిన మందులను పరిశీలించారు. విద్యార్థులకు ఓఆర్ఎస్ ద్రావణం అందజేయాలని అన్నారు.మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఇక్కడ వంటగది సరుకుల గదిని తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు. తరగతి గదులు పరిశీలించిన కలెక్టర్ ఆరవ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.కలెక్టర్ వెంట బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ఉన్నారు.

## గంజాయి కేసుల నిందుతులపై పటిష్ట నిఘా

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**గంజాయి కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ**

**కనబర్చిన సిబ్బందికి ప్రోత్సాహకాలు,ప్రసంశ పత్రాలు**

**రాజన్న సిరిసిల్ల, జూలై -29 (ప్రజాజ్యోతి):** జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా కఠినతరం చేసి గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు,ప్రసంశ పత్రాలు అందించి అభినందించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.....జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని,గంజాయి కొన్న,సేవించిన,రవాణా చేసిన,విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ అక్రమ గంజాయి రవాణాపై,గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్న వారిపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. గడిచిన ఆరు నెలల్లో జిల్లాలో 37 కేసులలో 95 మందిని అరెస్ట్ చేసి 3.500 గ్రాముల గంజాయి,12 గంజాయి చెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జ్ భూసేకరణ సమస్యను పరిష్కరించి.వంతెన పనులు కొనసాగించాలి

**కరీంనగర్ బ్యూరో, జూలై 29, (ప్రజాజ్యోతి) :** కరీంనగర్ కలెక్టరేట్ లో మంగళవారం బీజేపి శ్రేణులతో కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ భూసేకరణ సమస్యను వెంటనే పరిష్కరించి.వంతెన పనులు కొనసాగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.భూసేకరణలో జాప్యం చేస్తూ ఆర్ఓబి అభివృద్ధి పనులు ముందుకు సాగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని ధ్వజమెత్తారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోని కేంద్ర ప్రభుత్వం ద్వారా సేతుబంధన్ ప్రాజెక్టులో తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సాంక్షన్ చేయించి 154 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి గతంలోనే పనులను ప్రారంభం చేయించారని అన్నారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఓబి నిర్మాణంలో కీలకమైన భూ సేకరణ విషయాన్ని పట్టింపు చేయడం లేదని మండిపడ్డారు. గతంలో 150 ఫీట్ల వెడల్పుతో ప్రతిపాదించిన ఆర్ఓబి సర్వీస్ రోడ్డు నేడు 125 ఫీట్లకు కుదించి రాష్ట్ర ప్రభుత్వం దానికి సంబంధించి కాన్సరెన్స్ రిపోర్టు ఇవ్వకపోవడంతో భూ సేకరణ లో తీవ్ర జాప్యం జరుగుతుందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి నిధులతో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాను పూర్తి చేయడానికి రూ 154 కోట్లు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా కనీసం భూసేకరణ అంశాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని తెలిపారు. ఏదైనా ప్రాజెక్టు పనులు ఆలస్యంగా జరిగితే... దానికి కారణం నిధులు అందుబాటులో లేకపోవడం కావచ్చు.కానీ రూ 154 కోట్ల నిధులు అందుబాటులో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు ముందుకు సాగకపోవడం చాలా దురదృష్టకరం అన్నారు. గత 2023 లో కేంద్ర ప్రభుత్వం నుండి మంత్రి బండి సంజయ్ కుమార్ పూర్తి గ్రాంటు రూపేనా 154 కోట్ల రూపాయలు విడుదల చేయించి



2023 జులైలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణంకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం చేస్తే... ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. దీంతో నగర ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని తెలిపారు. గతంలో రెవెన్యూ శాఖ 150 ఫీట్లకు మార్కింగ్ చేసి రిపోర్ట్ తయారు చేసి నష్టపరిహారం చెల్లించేందుకు సిద్ధం అయితే... మళ్లి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం దాన్ని 125 ఫీట్లకు కుదించారని గుర్తుచేశారు. 125 ఫీట్లకు కుదించిన దాన్ని ఆర్%a%బి శాఖ వారు ఇప్పటి వరకు సరైన కాన్సరెన్స్ రిపోర్టు ఇవ్వకపోవడంతో జిల్లా యంత్రంగం, రెవెన్యూ శాఖ భూసేకరణ సర్వే చేయడం లేదని అన్నారు. ఇలా భూసేకరణకు సరైన రిపోర్టు ఇవ్వకపోతే ఏ విధంగా రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు ముందుకు సాగుతాయని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులు తెప్పించి పనులు ప్రారంభం చేయించినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ... ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్ భూసేకరణ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు -6 నెలల్లో నారాయణపూర్ కుడి కాలువ నిర్మాణం**

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




**కరీంనగర్ బ్యూరో, జూలై 29, (ప్రజాజ్యోతి) :** రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ కార్డులు అందజేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.గంగాధర లోని జీవిఆర్ ఫంక్షన్ హాల్ లో గంగాధర మండలానికి చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డు మంజూరు ఉత్తర్వులు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సర్కారు దశాబ్దం పాటు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కార్డులు అందక ఎంతో మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఒక ఆత్మగౌరవమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడి అవసరాన్ని గుర్తించిందని తెలిపారు. ఇందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డు అందిస్తోందని అన్నారు. ఈ కార్డు పంపిణీ ప్రక్రియ నిరంతరమని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, నియోజకవర్గంలో తొలివిడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. రానున్న కాలంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని అన్నారు..నారాయణపూర్ జలాశయం కుడికాలువ పనులను ఆరు నెలల్లో ప్రారంభించనున్నామని తెలిపారు. దీనివల్ల సాగు విస్తీర్ణం పెరిగి చొప్పదండి నియోజకవర్గం మరింత సస్యశ్యామలం అవుతుందని అన్నారు. రైతుల శ్రేయసే లక్ష్యంగా సాగుకు ముందే ఒకేసారి 9,000 కోట్ల రైతు భరోసా సొమ్ము రైతు ఖాతాలో జమ చేసామని, 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో 78 వేల 500 కు పైగా కొత్త రేషన్ కార్డులు, ఉన్న కార్డుల్లో మార్పు చేర్పులు చేశామని తెలిపారు. ఒక గంగాధర మండలంలోని 5,516 రేషన్ కార్డులు మంజూరయ్యాయని, ఈ కార్డుల ద్వారా 10 వేల 816 మందికి ప్రతినెలా 64.896 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం వల్ల మహిళలే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని, మహిళల పేరు నమోదు అవ్వడమే కాకుండా, కుటుంబ రేషన్ కార్డులో యజమానిగా ఉండడం మంచి విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జాగిరపు రజిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ కరుణాకర్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తిరుమలరావు, తహసిల్దార్ అనుపమ రావు తదితరులు పాల్గొన్నారు.



# మార్గదర్శకాల ప్రకారం ఏడు ఇసుక రీచ్ లకు అనుమతుల మంజూరు

**కరీంనగర్ బ్యూరో, జూలై 29, (ప్రజాజ్యోతి) :** వినియోగదారుల అవసరాల నిమిత్తం జిల్లాలోని 7 ఇసుక రీచ్ ల నుంచి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణాకు అనుమతులను మంజూరు. చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ లో డిస్టిక్ లెవెల్ సాండ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాల నిమిత్తం ఊటూరు-2, ఊటూరు-1, చల్లూర్, మల్లారెడ్డిపల్లి, కోర్కల్, కొండపాక పోతిరెడ్డిపల్లి రీచ్ లను కేటాయించినట్లు పేర్కొన్నారు.చేగుర్తి ఇసుక రీచ్ ను ప్రభుత్వ అవసరాలు, ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా మల్యాల, పెగడపల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు రామడుగు మండలం మోతెలోని ఇసుక రీచ్ నుండి 15000 మెట్రిక్ టన్నుల ఇసుక తీసుకునేందుకు అనుమతించారు.ఈ



సమావేశం లో ఆర్డీవో మహేశ్వర్, మైనింగ్ శాఖ ఏడి రాఘవ రెడ్డి, ఈఈ లు బలరామయ్య, రవీంద్ర కిషన్, జిల్లా ఇరిగేషన్ అధికారి జగన్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జియాలాజిస్ట్ ప్రసన్న కరణం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జూలై 30, 31 తేదీలలో కేజీబీవీ లో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్

**...జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

**కేజీబీవీ లలో స్పాట్ అడ్మిషన్ పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , జూలై -29:** జూలై 30, 31 తేదీలలో కేజీబీవీ లో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఉన్న 8 కస్తుర్భా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ వివిధ కోర్సులకు, అంతర్గాం లో 10 బై.పి.సీ, జూలపల్లి లో 15 బై.పి.సి, మంథని ముత్తారం లో 16 సీఈసీ, 19 ఎం.పి.హెచ్.డబ్ల్యూ , ఓదెల లో 18 ఎం.పి.సి , 27



బై.పి.సి, పాలకుర్తిలో 19 ఎం.ఎల్.టి, 19 బై.పి.సి , రామగిరి లో 10 ఎం.పి.సి, కంప్యూటర్ సైన్స్ 25, శ్రీరాంపూర్ లో 20 సి.ఈ.సి, 2 ఎం.పి.హెచ్.డబ్ల్యూ, సుల్తానాబాద్ లో 21 ఎం.పి.హెచ్.డబ్ల్యూ సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు నేరుగా జూలై 30, 31న స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. .

# గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**


**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 29:** గడువు లోగా రామగుండం నియోజకవర్గం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగర కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ సంప్ నిర్మాణ పనులు పూర్తి చేసి శుక్రవారం నాటికి త్రాగునీటి సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులను ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో జరిగే రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పనుల నేపథ్యంలో అవసరమైన త్రాగు నీటి పైప్ లైన్ షిఫ్టింగ్ పనులు వీలైన ప్రాంతంలో ప్రారంభించాలని అన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులు పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా పనులను



ఒకసారి పరిశీలించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎంపిక చేసిన స్థలాలలో పనులు ప్రారంభం కావాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ బి ఈఈ భావ్ సింగ్, ఈ ఈ ఇంట్రా శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



**తంగళ్ళపల్లి, జూలైబి 29 (ప్రజా జ్యోతి):** గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మరణించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ పడిగేల మానస రాజు సోదరుడు పడిగెల అనిల్. ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి, నివాళు లర్పించిన కేటీఆర్, వారి కుటుంబానికి, వాళ్ల పిల్లల చదువుకు బి ఆర్ ఎస్ పార్టీ, నేను అండగా ఉంటామని మాటిచ్చిన మాజీ మంత్రి ,సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్. వీరి వెంట జిల్లా అలాగే మండల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలాలకి ఘనంగా వీడ్కోలు



**కరీంనగర్ క్రైం,జూలై 29 ,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో దశాబ్ద కాలంగా సేవలు అందించిన పోలీస్ జాగిలాలు డానీ (డాబర్మాన్),టైగర్ (జర్మన్ షెపర్డ్) మంగళవారం ఉద్యోగ విరమణ చేశాయి,ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఘనంగా వీడ్కోలు పలికారు,డానీ (10 సంవత్సరాలు), టైగర్ (11 సంవత్సరాలు) డాగ్ స్క్వాడ్ విభాగానికి విశేష సేవలందించాయి.ముఖ్యంగా దొంగతనాలు,హత్య కేసులలో ట్రాకర్ డాగ్‌లుగా కీలక పాత్ర పోషించి, పోలీసు శాఖకు ఎంతో సహాయపడ్డాయి. 2014లో టైగర్, 2015లో డానీ పోలీసు శాఖలో చేరాయి.ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీస్ జాగిలాలను పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా జాగిలం టైగర్‌కు హ్యాండ్లర్‌గా వ్యవహరించిన కానిస్టేబుల్ మహేందర్,అలాగే జాగిలం డానీకి హ్యాండ్లర్‌గా వ్యవహరించిన కానిస్టేబుల్ జి. మురళిలను కూడా శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు వెంకటరమణ,భీం రావు, ఆర్.ఐ.రజినీకాంత్, ఇతర పోలీస్ కమిషనరేట్ అధికారులు,డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు కూలీలకు వర్షంలో తడవకుండా కుంచెలు (కవర్లు) పంపిణీ



**సుల్తానాబాద్ జూలై 29 (ప్రజా జ్యోతి):** మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ సహకారం తో సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజుపల్లి గ్రామం లో రైతు కూలీలకు నాటు వేసే సమయంలో వర్షం లో తడవకుండా ఉండేందుకు కుంచెలు (కవర్లు) పంపిణీ చేసిన ఐతరాజుపల్లి మాజీ వార్డు సభ్యులు మడ్డి సాయి కిషోర్ గౌడ్ ఈ సందర్భంగా మడ్డి సాయి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో రైతు కూలీలు వ్యవసాయ పనులకు వెళు న్న సమయంలో వర్షాలకి తడవకుండా మహిళలకు కుంచెలు కవర్లు మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ ఇవ్వడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు వారికి కూలి మహిళల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాసరి రమణారెడ్డి సురేష్ తిరుపతి ధర్మయ్య రామకృష్ణ మనోజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# నాగుల పంచమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**కోనరావుపేట: జూలై.29(ప్రజా జ్యోతి):** నాగుల పంచమి సందర్భంగా మండల కేంద్రంతో పాటు నిజామాబాద్ పల్లిమక్త గ్రామాలలో ని ఎల్లమ్మ ఆలయంలో నాగదేవత విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించరూ అలాగే పుట్టలో పాలు పోసి నాగదేవతకలకు పూజలు చేశారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు మొక్కారు.





# మైనర్ బాలిక పై అత్యాచారం కేసులలో నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష

**-కీలక తీర్పును వెలువరించిన 1స్ట్ అడ్ల్. డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి నారాయణ**

**ఎనేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్**

**జగిత్యాల, జూలై 29, (ప్రజాజ్యోతి):** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు సంపంగి మహేష్ వయస్సు 27 సంవత్సరాలు అనే వ్యక్తి ప్రేమిస్తునను, పెళ్లి చేసుకుంటాను అని వెంటపడి, ఆమెకు మాయ మాటలు చెప్పి అత్యాచార%శీ% చేసిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద తేదీ 2022 సెప్టెంబర్ 14 రోజున ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ యొక్క కేసును దర్యాప్తు చేసిన ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, ఎస్.ఐ కిరణ్ కుమార్ లు కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన గౌరవ న్యాయమూర్తి నారాయణ, 1స్ట్ అడ్ల్. డిస్ట్రిక్ట్ %ఒ% సెషన్స్ జడ్జి, మంగళవారం రోజున నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5000 రూపాయల జరిమాన విదిస్తూ తీర్పునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను %ఒ% సిబ్బందినీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను, భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**బీర్ పూర్, జూలై 29, (ప్రజాజ్యోతి):** పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున బీర్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు.. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వర్షాకాలం అయినందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి రాము, డిపిఓ మదన్ మోహన్, హౌజింగ్ డీ.ఈ భాస్కర్, ఎమ్మార్వో సుజాత, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**బీర్ పూర్, జూలై 29, (ప్రజాజ్యోతి):** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పల్లెదవ ఖానా చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు.మంగళవారం రోజున బీర్ పూర్ మండలంలోని పల్లె దావఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంసీజనల్ వ్యాధులుపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఓ.పి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, డాక్టర్ శ్రీనివాస్, ఎమ్మార్వో సుజాత , రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాహుల్ , సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



# మోడల్ స్కూల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం



**కొడిమ్యాల,జూలై 29,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలలో మిగిలిన సీట్లకు అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య ఒక ప్రకటనలో పేర్కొంది. 6,7,8,9,10 తరగతిలో చేరాలనుకునే విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో మోడల్ స్కూల్లో సంప్రదించాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కలెక్టర్ భూమి పూజ



**బీర్ పూర్, జూలై 29, (ప్రజాజ్యోతి):** బీర్ పూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులను ప్రారంభించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. విడతలవారీగా డబ్బులు మంజూరు చేయబడతాయన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా అధికారులు సహకరించాలని సూచించారు. ఆయన వెంట హౌసింగ్ డిఈ భాస్కర్, డిపిఓ మదన్మోహన్ , ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో భీమేష్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాహుల్ , కార్యదర్శి నరేష్ , మాజీ ఎంపీపీ మాసర్తి రమేష్ , మాజీ ఉప సర్పంచ్ ఎనుమట్ల హరీష్ , నాయకులు, తదితర అధికారులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల, జూలై 29,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాల 60 వసంతాల వేడుకకు రావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో పాటు ఎమ్మెల్సీ రమణ తనయుడు ఎల్ కార్తికేయ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన కండ్లపల్లి పాఠశాలకు, ఎస్ కే ఎన్ ఆర్ ఆర్ట్స్ కళాశాల బాల, బాలికలకు హాస్టల్లు మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా జగిత్యాల డిగ్రీ కళాశాల ప్రారంభమై 60 వసంతాలు పూర్తయిన సందర్భంగా, ఈ సంస్థను యూనివర్సిటీగా లేదా స్కిల్ ఇండియా సెంటర్గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ముఖ్య మంత్రి సానికూలంగా స్పందించి ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే కు 60 సంవత్సరాల ఉత్సవాలకు వస్తానని హామీ ఇచ్చారు.

# అరుదైన ఘనత సాధించిన సింగరేణి సీఎండీ

**20వేల మొక్కలు నాటిన బలరాం**

**విశ్వగురు ఫౌండేషన్ ద్వారా వరల్డ్ రికార్డు నమోదు**

**గోదావరిఖని , జులై 29(ప్రజా జ్యోతి) :** సింగరేణి సీఎండీ ఎన్.బలరాం అరుదైన ఘనత సాధించారు.ఏకంగా 20 వేల మొక్కలు నాటి పర్యావరణంపై తన మక్కువను చాటుకున్నారు.మంగళవారం తన పుట్టిన రోజు సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీకే ఓపెన్ కాస్ట్ కు సమీపంలో 225 మొక్కలను స్వయంగా నాటి దేశంలోనే రికార్డు సృష్టించారు.2019 జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెంలోమొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఛైర్మన్12 ఏరియాల్లో 56 చోట్ల పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఆయన నాటిన మొక్కలు 35 చోట్ల మినీ వనాలుగా రూపాంతరం చెందాయి.పర్యావరణహిత చర్యలకు పలు అవార్డులు అందుకున్నారు.పర్యావరణకు మేలు చేసే ఈ అరుదైన సందర్భాన్ని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అయిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు వీక్షించారు.అనంతరం జరిగిన సభా వేదిక పై ఎన్.బలరామ్ కు సర్టిఫికెట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ పత్రాన్ని అందజేశారు.పర్యావరణ హితం కోరి 20 వేల



మొక్కలను స్వయంగా నాటి వాటిని మినీ వనాలుగా పెంచడం ప్రపంచంలోనే ఒక అరుదైన రికార్డుగా భావిస్తూ ఈ వరల్డ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేస్తున్నట్లు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్య ఓలు రాంబాబు పేర్కొన్నారు.సివిల్ సర్వీసెస్ అధికారుల్లో ఇలాంటి ఘనత సాధించడం అభినందనీయమన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**- కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలి**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్, జులై 29, ప్రజా జ్యోతి :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారో



చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఇల్లంతకుంట 34 కళ్యాణ లక్ష్మి చెక్కులు హుజురాబాద్ టౌన్ 19 చెక్కులు సుమారు 53 లక్షల 6వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు అలాగే కమలాపూర్ కి 12 లక్షల విలువగల 49 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కనకయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులతోపాటు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

# గురుకులాలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- సరైన మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ విఫలం**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్, జులై 29, ప్రజా జ్యోతి :** గురుకుల పాఠశాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు చూస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని సైదాపూర్ కస్తూర్బా పాఠశాల లో ఎలుకలు దాడిలో గాయపడిన విద్యార్థులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కో విద్యార్థిపై 1,25,000 రూపాయలను ఖర్చుచేసి 100కు పైచిలుకు గురుకుల పాఠశాలను సుమారు 7 లక్షల విద్యార్థులు చదువుకునే విధంగా గురుకులాలను ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి గురుకుల పాఠశాలలో ఇలాంటి సంఘటనలు ఉన్నరావృతం అవుతున్నాయని ఆయన అన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తులపై లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్లే గురుకుల పాఠశాలలు,



ప్రభుత్వ పాఠశాల పరిస్థితి అధ్వానంగా తయారవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ, గురుకుల పాఠశాలలపై శ్రద్ధచూపి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యాలని ఆయన కోరారు. విద్యార్థుల కు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో బోరు బావి త్రవ్వకం ప్రారంభం.



**ఎల్లారెడ్డిపేట :జులై 29:ప్రజా జ్యోతి:** కేంద్ర హోమ్ శాఖ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన ఎం పి లాడ్స్ నిధులతో ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం సమీపంలో బోర్ బావి త్రవ్వకాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రామచంద్రం ప్రారంభించారు. పోతిరెడ్డి పల్లె గ్రామస్తులు అడిగిన వెంటనే బోరు వెల్ కు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ బండి సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మండల బిజెపి ప్రధాన కార్యదర్శిలు దాసరి గణేష్, నంది నరేష్ ,ఉపాధ్యక్షుడు మల్లారపు మహేష్ ,మెడిశెట్టి బాలయ్య, కిషన్ , బాలకృష్ణ గౌడ్, చరణ్ గౌడ్ ,తిరుపతి, వెంకయ్య, రాగురాములు, కిషోర్, మల్లయ్య, శ్రీనివాస్, వినోద్ ,సంతోష్, ప్రభాకర్, రవి, బాలు, సతీష్, వెంకటేష్ ,లింగయ్య కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందికి జరిమానా విధించిన న్యాయమూర్తి.

**ఎల్లారెడ్డిపేట, జులై:29 ప్రజా జ్యోతి:** ఎల్లారెడ్డిపేట మండలంలో మద్యం




సేవించి వాహనాలు నడిపిన 20మంది పై పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా సిరిసిల్ల సెకండ్ క్లాస్ కోర్ట్ న్యాయమూర్తి జయశ్రీ మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ కే. రాహుల్ రెడ్డి తెలిపారు.పోలీసులు వాహన తనిఖీలు చేసిన సమయంలో16 మంది ద్విచక్ర వాహనదారులు, 1 ఆటో దారుడు, ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి పోలీసులకు దొరికారని,వారి పై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు న్యాయమూర్తిజరిమానా విధించారనీ, వాహనాదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై కె . రాహుల్ రెడ్డి తెలిపారు.

# మోసంతో భూమి కొట్టేశారు

**గడ్డి మందు తాగి రైతు మృతి**

**నర్సంపేట/ప్రజాజ్యోతి:** మోసం చేసి ఓ రైతు భూమిని అక్రమంగా పట్టా చేసుకోవడంతో సదరు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో చోటుచేసుకుంది. నర్సంపేట ఎస్సై అరుణ్ తెలిపిన వివరాల ప్రకారం... నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామనికి చెందిన చిదురాల. వీరాస్వామి(50) అనే రైతు ఆర్థిక అవసరాల కోసం నర్సంపేటకి చెందిన విజయ్, సృజన్ అను వ్యక్తులను ఆశ్రయించాడు. వీరు పట్టణంలోని వల్లభ్ నగర్ కి చెందిన గుజ్జ. సుజాత అనే మహిళ దగ్గరకు తీసుకెళ్లారు. అనంతరం వీరస్వామి తన భార్య పేరిట ఉన్న ఎకరం 6 గుంటల భూమిని తనఖా పెడుతున్నట్లు చెప్పాడు. ఆమె దగ్గర నుండి అప్పుగా రూ.4లక్షలు వీరస్వామి తీసుకున్నాడు. ఇదిలా ఉండగా... సుజాత మోసపూరితంగా తనఖా పెట్టిన భూమిని తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం. కొన్ని రోజుల అనంతరం అప్పు తీర్చడానికి వెల్లామని విజయ్, సృజన్ లను కోరడంతో భూమి సుజాతకు అప్పుడే అమ్మేశావు అని చెప్పడంతో షాక్ కి గురయ్యాడు. తనని మోసం చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని నిలదీయగా వీరస్వామిపై బెదిరింపులకు దిగారు. ఈ ఘటనతో మనస్తాపానికి గురైన వీరస్వామి సోమవారం గడ్డి మందు తాగాడు.

## గంజాయి ముఠా అరెస్ట్



**కరీంనగర్ క్రైం,జులై 29 ,ప్రజాజ్యోతి:** ద్విచక్ర వాహనాల్లో గంజాయిని తరలిస్తున్న ముఠాను మంగళవారం కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకొని రిమాండ్ కు తరలించారు, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి వివరాలను వెల్లడించారు,ఇరుకుల్ల గ్రామం వద్ద మంగళవారం ఉదయం నిర్వహిస్తున్న తనిఖీల్లో మొగ్దూంపూర్ గ్రామానికి చెందిన బుర్ర వంశీ(22),దుర్గం హరి కృష్ణ(22),పూసల సాయి(21),ఒక జువైనెల్ పిల్లాడు నలుగురు కలిసి రెండు ద్విచక్ర వాహనాలపై కవర్లలో తీసుకెళు న్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు, వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని సీఐ తెలిపారు,

## నాగ దేవతకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీటీసీ దంపతు లు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 29:** కాలువ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలో గల నాగులమ్మ దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పోచాల సదానందం గౌడ్ శైలజ దంపతులు మంగళవారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు నాగదేవతకు పాలు పోశారు ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి మల్లేష్ కూనూరి ప్రవీణ్ స్వర్ణలత నరేష్ సర్ల రాజు పూజిత శ్రీకాంత్ బొడ్డుపల్లి రమ్య గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**ఎల్లారెడ్డిపేట, జులై:29(ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా లోని




ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య సమన్వయ అధికారి డాక్టర్.పి.పెంచలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో డాక్టర్ పెంచలయ్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.ఆసుపత్రిలో లభిస్తున్న ఓ.పి, ఐ.పి, ల్యాబ్ మరియు ఫార్మసీ సేవలను పరిశీలించి వైద్య సిబ్బందిని ప్రశంసించారు. ఈ సందర్భంగాహాస్పిటల్ లో ఉన్న రోగులను పరామర్శించి వారికి లభిస్తున్న వైద్య సేవల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల మరింత అప్రమ త్థంగా ఉంటూ దవాఖాన కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులని సూచించారు. వీరితో పాటు హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.కే.రఘు, డాక్టర్.టి.ప్రదీప్ కుమార్, డాక్టర్ సి ఎచ్. ఓంకార్, నర్సింగ్ సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.నాగరాజు, జూనియర్ అసిస్టెంట్లు జె.వినయ్ కుమార్, బి.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతయుతమైన నాయకత్వానికి ప్రతీకగా " సబ్బని వెంకట్ "

### అభివృద్ధికి సరైన నిర్వచనం 'సబ్బని'- సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసే యోచనలో

### ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ప్రముఖ సామాజికవేత్త



**జమ్మికుంట,జూలై29 ( ప్రజాజ్యోతి ):** ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ బాధ్యతాయుతమైన నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని ఆయన అనుచరులు, ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఆయన అలా ప్రశ్నిస్తే చాలు.. నాయకత్వం కదులుతోందని పేర్కొంటున్నారు. వెంకట్ ఇటీవల ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హుజూరాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు పలు విషయాలపైన అలా ప్రశ్నించారో లేదో హుటాహుటిన, పోటాపోటీగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరగడంతో జనం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సబ్బని వెంకట్ ప్రశ్నిస్తేనే హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో నాయకత్వం కదిలిందనే అభిప్రాయాలు పలుచోట్ల వ్యక్తమవుతున్నాయి. **డెవలప్‌మెంట్‌పై చర్చకు ప్రతిపాదన :** ఓ ఛానల్ ఇంటర్వ్యూలో సబ్బని వెంకట్ .. మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ పై ప్రశ్నించగానే, సెగ్మెంట్ పరిధిలో అయితే రాజకీయ అలజడి నెలకొంది. హుజూరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతంగా మారిందని సబ్బని వెంకట్ చేసిన కామెంట్స్ నిజమేననే డిస్కషన్ ప్రజల్లో జరుగుతున్నట్టు తెలుస్తున్నది. హుజూరాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ కాగా, పార్లమెంటు సెగ్మెంట్ ఎంపీ బీజేపీ అని, అధికార పార్టీ నేత ఇన్‌చార్జిగా ఉన్నారని, ప్రజల సమస్యలు పట్టించుకునే విషయమై నాయకత్వం వ్యవహరిస్తున్న తీరును కండ్లకు కట్టినట్టుగా వెంకట్ వివరించారు. నియోజకవర్గ పరిధిలో మెడికల్ కాలేజీతో పాటు ఇండస్ట్రీల ఏర్పాటు గురించి, జాబ్ మేళా వంటి విషయాలన్నింటిపైన సబ్బని వెంకట్ లేవనెత్తిన అంశాలపై చర్చ అయితే జరుగుతున్నది. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అడుగులు బలంగా పడాలని కాంక్షించే వ్యక్తిగా సబ్బని వెంకట్ ముందు వరుసలో ఉన్నారు.హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వాస్పత్రులలో కార్డియాలజిస్టు(గుండె వైద్య నిపుణుడు) ఉండాల్సిన అవసరాన్ని వెంకట్ వివరించారు. **సీఎం, డిప్యూటీ సీఎంను కలిసే యోచనలో సబ్బని:** హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాసమస్యల పరిష్కారానికి, అభివృద్ధి విషయమై త్వరలోనే సీఎం, డిప్యూటీ సీఎంను కలిసి పరిస్థితిని వివరించే ఆలోచన ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్స్‌లో వైద్యుల కొరతపై ప్రజాసంఘాలతో కలిసి కలెక్టర్, వైద్య శాఖ మంత్రిని మరొమారు కలిసే ఆలోచన సైతం చేస్తున్నట్టు సమాచారం. అభివృద్ధి పై సమగ్ర చర్చ జరగాలని వెంకట్ సబ్బని చేసిన ప్రతిపాదనను పార్టీలకతీతంగా యువతీయువకులు ఆహ్వానిస్తున్నారు. ప్రజలకు మంచి చేసే వారి పై కుట్రలు, కుతంత్రాలు మాని హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై ఆలోచన పెట్టాలని సబ్బని అనుచరులు, ప్రజాస్వామికవాదులు హితవు పలుకుతున్నారు. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికలలో పరోక్షంగా మద్దతు విషయంపై సబ్బని వెంకట్ ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. చూడాలి మరి.. మొత్తంగా లోకల్ పోల్స్ ముంగిట ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ ఇంటర్వ్యూలో సంధించిన ప్రశ్నలు, ఆయన వాదనలు రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో సబ్బని వెంకట్ చేస్తున్న వాదనలతో తాము ఏకీభవిస్తున్నట్టుగా పలువురు పేర్కొంటున్నారు.

# వన మహోత్సవం లక్ష్యం పూర్తి చేయాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్ బ్యూరో, జూలై 29, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం నిర్దిష్ట లక్ష్యాన్ని పూర్తిచేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖల వారీగా వన మహోత్సవం లక్ష్యాన్ని, నాటిన మొక్కల సంఖ్యను సమీక్షించారు. ప్రతి శాఖకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని, నాటిన మొక్కలకు జియో టాకింగ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అన్ని ప్రభుత్వ గురుకుల సంక్షేమ పాఠశాలలు, కళాశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు చేసేందుకు కావలసిన వివిధ సరుకులకు సంబంధించి ఈ ఏడాది టెండర్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సరుకుల పరిమాణాన్ని వివిధ సంక్షేమ శాఖల అధికారులు జిల్లా స్థాయి కొనుగోలు కమిటీకి సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని భవిత, కేజీబీవీలలో భవనాల మరమ్మతులు, మౌలిక సదుపాయాల పనులను గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఇప్పటికే గ్రౌండింగ్ అయిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, డి ఆర్ డి ఓ అనిల్ ప్రకాష్, ఎస్సీ సంక్షేమ శాఖ డిడి నాగలేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 29:** పెద్దపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం పెద్దపల్లి జిల్లా ఫోటో %ి% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా వనపర్తి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా గంధం శ్రీనివాస్, కోశాధికారిగా ఇరుగురాల శ్రీధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. , ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల గౌరవ సలహాదారు తూర్పాటి మోహన్ తూర్పాటి జగన్ మైదాన్ కొమరయ్య అలాగే జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్ కార్యదర్శి ఇర్ఫాన్ జిల్లా కోశాధికారి సతీష్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఓ పిడి కౌసల్యాదేవి



**రాయపర్తి జూలై 29 ప్రజా జ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను మంగళవారం డి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి పరిశీలించి సూచనలు అందించారు. ఈ సందర్భంగారాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మరియు వాటర్ షెడ్ కార్యక్రమంలో చేపట్టిన పనులను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కౌసల్యాదేవి. పనుల పరిశీలనలో భాగంగా బురాన్ పల్లి లో పశువుల పాక, కాట్రపల్లి లొ పారమ్ పాండ్, చెక్ డ్యామ్, కొండూరు లొ ప్లాంటేషన్ పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ప్లాంటేషన్ మేనేజర్ రమేష్ ,ఈ సి ప్రవీణ్ టి ఏ లు కిషన్ రెడ్డి సందీప్ మరియు క్షేత్ర సహాయకులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు..!

**-సంఘమేశ్వరుడు భక్తులను కొంగు బంగారమై కాపాడుతాడు**

**అర్చకుడు అప్పే నాగార్జునశర్మ**



**సంగెం,జూలై29(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో కొలువై ఉన్న సంఘమేశ్వరుడు భక్తులను కొంగు బంగారమై కాపాడుతాడని అర్చకుడు అప్పే నాగార్జునశర్మ తెలిపారు. శ్రావణమాసం మంగళవారం రోజున నాగులపంచమి రావడం చాలా విశేషమని,స్వామివారికి అత్యంత ప్రీతికరమైన పర్వదినమని కొనియా డారు.కాలసర్పదోష నివారణ,సంతానం,వివాహం,ఆలస్యం అయినా భక్తులకు నాగుల పంచమి నాడు అట్టి దోషం సంపూర్ణంగా నివారణ జరిగే విధంగా నాగుల పంచమి నాడు పుట్టలో పాలు పోయడం సంతా నం అయినా దంపతులు స్వామి వారి పుట్టలో జంట వెండి నాగులు వెండి పుట్టలు స్వామి నివాసం ఉండే పుట్టలో వేసి మొక్కులు చెల్లించు కుంటారు నాగసుబ్రహ్మణ్య స్వామిని భక్తితో కొలిచినవారికి తోడుగా ఉండి నీడల కాపాడుతాడని కోరిన భక్తులకు కొంగు బంగారమై కాపాడతాడని భక్తుల నమ్మకం అని తెలిపారు.శ్రీ సంఘమేశ్వరస్వామి దేవాలయంలో సంతానం కోసం వచ్చి మొక్కుకున్న భక్తులకు సంతానం అవ్వగానే వచ్చి నాగేంద్ర స్వామి విగ్రహాలను ప్రతిష్ట చేసి సంతోషాన్ని సదరు భక్తులతో పంచుకున్నట్టు అర్చకులు అప్పే నాగార్జున శర్మ తెలిపారు.

## మహిళలు పవిత్రంగా కొలిచే నాగులపంచమి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి (జూలై 29)**



మహిళలు అత్యంత పవిత్రంగా కొలిచే రోజు నాగుల పంచమిరోజని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డి గ్రామంలో నాగులపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగదేవత ఆలయంలో ఉన్న పుట్ట వద్ద పాలు పోయడానికి మహిళలు పెద్ద ఎత్తున తరలి రాగ ఎమ్మెల్యే పాల్గొని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేంద్రుడి దివ్యమైన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

# ప్రయివేటు ఆస్పత్రుల దోపిడీ

## ధనార్జనే యాజమాన్యాల ధ్యేయం

**- వర్షాలతో పెరుగుతున్న వైరల్ వ్యాధులు - దడ పుట్టిస్తున్న ఓపీ చార్జీలు**

**- జ్వరంతో వెళితే...పలురకాల రక్తపరీక్షలు - అవసరం లేకపోయినా అడ్మిట్లతో నిలువు దోపిడీ**

**- ఆస్పత్రుల్లో,ల్యాబ్‌లలో కానరాని ఫీజుల పట్టిక**




**కరీంనగర్ క్రైం,జులై 29 ,ప్రజాజ్యోతి:**

ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యతలో ఉండి కొందరు వైద్యులే పేదల రక్తం పీల్చేస్తున్నారు. అసలే అనారోగ్య కష్టాలతో వచ్చే రోగుల దగ్గర విచ్చలవిడిగా దోపిడీ చేస్తూ జేబులు గుల్ల చేస్తున్నారు.ఆర్ఎంపీలతో వాటాలు మాట్లాడుకుని మరీ పేషంట్లను లూటీ చేస్తున్నాయి కొన్ని ప్రైవేట్ హాస్పిటళ్లు.ఇలా టెస్టుల దగ్గర నుంచి ఆపరేషన్ల దాకా డబ్బులు పిండేయటమే లక్ష్యంగా కొన్ని ప్రయివేటు ఆసుపత్రులు వ్యవహరిస్తున్నాయి వర్షాల వల్ల పెరుగుతున్న వైరల్ వ్యాధులతో ఆసుపత్రికి వెళితే పలురకాల రక్తపరీక్షలు నిర్వహించి అవసరం లేకపోయినా అడ్మిట్లతో నిలువు దోపిడీ చేస్తున్నారు,కరీంనగర్ జిల్లాలో సుమారు 400 పైగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయి.ఈ హాస్పిటల్స్ లో చార్జీల వసూళ్లపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల కంట్రోల్ లేకపోవడంతోనే మేనేజ్మెంట్ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నాయని ప్రశ్నించిన పేషెంట్ల బంధువులపై ఆసుపత్రి సిబ్బంది దౌర్జన్యానికి దిగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వాలు మంచి వసతి సౌకర్యాలాను ప్రభుత్వ సుపత్రుల్లో ఏర్పాట్లు చేస్తున్నా జనం మాత్రం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. **దడ పుట్టిస్తున్న ఓపీ చార్జీలు..**కరీంనగర్ లో ప్రైవేట్,కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఓపీ ధరలు దడ పుట్టిస్తున్నాయి.ఏదైనా నొప్పి, జ్వరం అంటూ సాధారణ చెకప్ కు వెళ్లినా ఆస్పత్రులు అడ్డగోలుగా వసూలు చేస్తున్నాయి. ఇక ఎమర్జెన్సీ టైమ్లో వెళ్తే మరింత ఎక్కువగా ఫీజులు గుంజుతున్నాయి.ఏదైనా ప్రైవేట్ హాస్పిటల్లో స్పెషలిస్ట్ ఓపీ కావాలంటే కనీసం రూ.500 కట్టాల్సిందే. అదే కార్పొరేట్ హాస్పిటల్, పేరున్న డాక్టర్ అయితే రూ.1,000 నుంచి రూ.1,500 దాకా ఉంటుంది.అది కూడా కేవలం పేషెంట్ను నిమిషాల్లోపు చూసేసి బ్లడ్ టెస్టులు, ఇతర ట్యాబ్లెట్స్ రాసి పంపించేస్తున్నారు.ఒకవేళ అదే స్పెషలిస్టు డాక్టర్ దగ్గరికు ఎమర్జెన్సీ టైమ్ లో వెళ్తే ఓపీ పేరుతోనే రూ.2 వేల దాకా వసూలు చేస్తున్నారు.గతంలో రూ.300 వరకు ఉండే ఓపీ ధర ఇప్పుడు రూ.500 నుంచి రూ.1,000 దాకా పెరిగింది.కరోనా తర్వాత నుంచి ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఓపీ ధరలను అంతకంతకు పెంచుకుంటూ పోతున్నారు. **మల్టీ స్పెషాలిటీ పేరుతో...**కరీంనగర్ లో కొన్ని ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవల పేరుతో గ్రామీణుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు.కొన్ని ప్రైవేటు క్లినిక్‌లు నిర్వహిస్తున్న కొంతమంది వైద్యులతో ల్యాబ్‌ల నిర్వాహకులు కుమ్మక్కవుతు న్నారు.అవసరం లేకపోయినా పలురకాల వైద్య పరీక్షలు చేయించి, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు,ల్యాబ్ ఫీజుల్లో 20 నుంచి 40 శాతం వరకు ల్యాబ్ నిర్వాహకులు సంబంధిత వైద్యులకు కమిషన్ రూపంలో పంపుతుంటారు.ప్రైవేటు ఆస్పత్రులు, లేబొరేటరీల నిర్వాహకులు అడ్డగోలుగా రోగులను దోచుకుంటుంటే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. **ఆస్పత్రుల్లో,ల్యాబ్‌లలో కానరాని ఫీజుల పట్టిక:**క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం ప్రైవేటు ఆస్పత్రులు,ల్యాబ్‌లలో ఏ పరీక్షకు ఎంత ఫీజు తీసుకోవాలన్నది ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాల పట్టికను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలి.కానీ జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రులు, క్లినికల్ ల్యాబ్‌లలో ఎక్కడా ఫీజు వివరాల పట్టికలు కనిపించవు.పైగా ఒక్కో రకం వైద్యానికి ఒక్కో ప్యాకేజీని నిర్ణయించి రోగుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. **నిబంధనలు పాటించని ల్యాబ్‌లు..**ప్రైవేటు ఆసుపత్రులకు అనుబంధంగా ల్యాబ్‌లు, మెడికల్ షాప్‌లు నిర్వహిస్తున్నారు.అయితే సంబంధిత ల్యాబ్‌ల్లో అర్హత గల ల్యాబ్ టెక్నిషియన్, పాథలజిస్టును, మెడికల్ దుకాణాల్లో అర్హత గల ఫార్మసిస్టులు ఉండడం లేదు.అనర్హత గల వ్యక్తులే ల్యాబ్ పరీక్షలు చేస్తుండడం,మెడికల్ దుకణాల్లో మందులు ఇస్తుండడం వంటివి జరుగుతున్నాయి.ల్యాబ్‌లు, మెడికల్ దుకాణాల్లో విచ్చలవిడిగా ఫీజులు, డబ్బులు గుంజుతున్నారు.తమకు అధిక ఆదాయాన్ని అందించే కొన్ని కంపెనీలకు చెందిన మందులను మాత్రమే ఆసుపత్రి అటాచ్ మెడికల్‌లో విక్రయిస్తున్నారన్న విమర్శలున్నాయి. వైద్యులు సైతం సంబంధిత కంపెనీలకు చెందిన మందులను మాత్రమే చీటిలపై రాస్తున్నారు. ల్యాబ్ పరీక్షల్లో సైతం ఇష్టారీతిగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కాగా డెంగీ జ్వరం ఎలిసాటెస్ట్ ద్వారానే నిర్ధారణ చేయాల్సి ఉంటుంది. జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇలాంటి పరీక్షలు లేవు. అయినప్పటికీ కొందరు ప్రైవేటు ల్యాబ్ నిర్వాహకులు ఇతర పరీక్షలు చేసి డెంగీ పాజిటివ్ అంటూ నిర్ధారిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. **పల్లెల్లో ఆర్ఎంపీలదే హవా..**జిల్లాలోని పలు పల్లెల్లో ఆర్ఎంపీలదే హవా కొనసాగుతోంది.పల్లె ప్రాంతాల్లో జ్వర పీడితులు ఎక్కువగా ఉంటుండడంతో ముందుగా స్థానికంగా ఉన్న ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు.ఆర్ఎంపీ, పీఎంపీలు రెండు,మూడు రోజుల పాటు చికిత్స అందిస్తుండగా జ్వరాలు తగ్గని పరిస్థితుల్లో నగరాల్లో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు.రోగుల అవసరాలను ఆసరా చేసుకుంటున్న ప్రైవేటు యాజమాన్యాలు రూ. వేలల్లో ఫీజులు గుంజుతున్నాయి. ఇందులో కొంత మొత్తాన్ని రెఫర్ చేసిన ఆర్ఎంపీ,పీఎంపీలకు ప్రైవేటు ఆసుపత్రులు కమిషన్ల రూపంలో చెల్లిస్తున్నాయి.దీంతో రోగుల జేబులు గుల్లా అవుతున్నాయి.